


కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 219 | సోమవారం 11- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 | ఫోన్ : 9441877695




# 70 ఏళ్లు దాటిన అందరికీ ఆయుష్ మాన్ భారత్..



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారతీయ జన ఔషధీ పరియోజన ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి భారతీయ జనసౌది పరియోజన తెలంగాణ మార్కెటింగ్ కం డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్ ను లార్విన్ ఫార్మా అండ్ సర్జికల్ వారి సహకారంతో ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏర్పాటు చేశారు.. ఈ వేర్ హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు.మోడీ ప్రభుత్వం 5 లక్షలు ఆయుష్ మాన్ భారత్ ను ఏర్పాటు చేశారని తెలిపారు.

# నేను రిటైర్మెంట్ తీసుకోను

## : మాజీ మంత్రి మల్లారెడ్డి



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): మరికొద్ది రోజుల తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపిన మాజీ మంత్రి మల్లారెడ్డి . రిటైర్మెంట్ పై యూ టర్న్ తీసుకున్నాడు. ఆదివారం ఉదయం ఓ కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ రిపోర్టర్ శనివారం చేసిన వ్యాఖ్యలపై ప్రశ్నిస్తూ.. వారసత్వాన్ని కొనసాగిస్తారా అని ప్రశ్నించారు.



# హైదరాబాద్‌లో సీఎం రేవంత్ ఆకస్మిక పర్యటన

- ముంపు ప్రాంతాల్లో ప్రజలతో మాట్లాడిన సీఎం: తక్షణ సహాయం ఆదేశాలు
- గంగుబాయి బస్తీ, బల్కంపేట్ కాలనీలలో పరిస్థితిని స్వయంగా పరిశీలించిన సీఎం
- వర్ష బాధిత ప్రాంతాల్లో అదనపు సిబ్బంది మోహరించండి : అధికారులకు సీఎం ఆదేశాలు
- వెంటనే వరదనీరు తొలగించాలి – లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించండి
- హైదరాబాద్ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది: అధికారుల వెల్లడి

న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా ముంపు ప్రాంతాలను పర్యటించారు. మైత్రివనం, బల్కంపేట్, అమీర్‌పేట్ ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బల్కంపేట్‌లోని ముంపు ప్రభావిత కాలనీల్లో ప్రజల పరిస్థితి, నష్టాలను పరిశీలించారు.

ముంపు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో సీఎం మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హైడ్రా కమిషనర్ మరియు సంబంధిత అధికారులను వెంటబెట్టుకొని పర్యటించిన సీఎం, వరదనీటి ప్రవాహం, డ్రైనేజీ వ్యవస్థ, సహాయక చర్యలపై వివరాలు కోరారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని మోహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన కొండా మురళి



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): కాంగ్రెస్ నేత కొండా మురళి పీసీసీ క్రమశిక్షణా కమిటీ ముందు హాజరయ్యారు. ఇప్పటికే ఒకసారి హాజరై వివరణ ఇచ్చారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను గతంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. ఈక్రమంలో ఆయన కమిటీ ముందు ఆదివారం మరోసారి హాజరయ్యారు.

# రాజకీయాల్లో ఉండాలనుకునే బిఆర్ఎస్ నాయకులంతా బిజెపిలో చేరండి...!



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): అవినీతి కుపంలో కూరుకుపోయి బిఆర్ఎస్ పార్టీ కోలుకోలేని స్థితిలో ఉందని, తెలంగాణ రాష్ట్రాన్ని దోచిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరేషాన్ లో ఉన్నారని, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రాజకీయాల్లో ఉండాలి అనుకునే వారంతా బిజెపిలోకి రావాలని, ముస్లింలకు 10 శాతం కలిపి బీసీలకు 42% రిజర్వేషన్లు అంటూ బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని మహబూబ్నగర్ ఎంపీ బీజేపీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు.

# ప్రాజెక్ట్‌లను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): గత ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కమిషన్ల కోసమే ప్రాజెక్టు మధ్యలో పనులను అర్ధాంతరంగా ముగించేసిందని విమర్శించారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడులో రూ. 630 కోట్లతో నిర్మించ తలపెట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ అంటేనే పేదల ప్రభుత్వమని ఆయన అభివర్ణించారు.

# రిపోర్ట్ చూసి నిర్ఘాంతపోయాం

- దేవాదుల ప్రాజెక్ట్‌కు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నాం
- కాళేశ్వరం కమిషన్ నివేదిక చూసి షాక్‌లో పడ్డామని మంత్రి వెల్లడి
- మునిగే ఛత్తీస్‌గఢ్ గ్రామాలకు పరిహారానికి సిద్ధం
- బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం – కూల్చిన ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ మండిపాటు
- బనకచర్ల ప్రాజెక్ట్‌కు పూర్తిగా వ్యతిరేకం
- తుమ్మడిహాట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించేది మేమే: చట్టపరంగా ముందుకు వెళతాం



# కేటీఆర్ గ్యాప్‌పై మౌనం

## సింగరేణి కార్మికుల కోసం యాత్ర ప్రకటన



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు. కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హై కమాండ్ ఎందుకు చర్చించలేదని నిలదీశారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తాననని ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత. సింగరేణి కార్మికులకు భరోసా కల్పించేందుకే ఈ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు కార్మికుల సమస్యలపై HMSతో కలసి అలయన్స్‌గా పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి తాను గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నానని చెప్పుకొచ్చారు.

## మాజీలను చేర్చుకుంటే బలపడతామని

# బీజేపీ భ్రమపడుతుంది

## : జగదీష్ రెడ్డి



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌ను లేవనీయకుండా చేయాలనే కుట్ర చేస్తుందని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ అరెస్ట్ కోసం కాంగ్రెస్ తాపత్రయపడుతోందని తెలిపారు. రేపటి తెలంగాణ కేసీఆర్ దేనని తెలిసే.. ఇరు పార్టీలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని విమర్శించారు.

# తెలంగాణకు మాత్రం అడ్డంకులు ఎందుకు?

- బీసీ బిల్లుపై తెలుగులో ట్వీట్ చేసిన కాంగ్రెస్ అగ్రనేత



న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్): తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు బిల్లుపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా తెలుగులో ఆసక్తికర పోస్ట్ వేశారు.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

- 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ
- సంవత్సర కాలంలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి
- సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం
- బనకచెర్ల ప్రాజెక్టు అన్ని దశలలో అడ్డుకుంటాం
- 630 కోట్ల రూపాయలతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం



ఖమ్మం/మధిర, 10 ఆగష్టు (కెరటం న్యూస్): ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగిం చుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

# రాజకీయాల్లో ఉండాలనుకునే బిఆర్ఎస్ నాయకులంతా బిజెపిలో చేరండి...!



**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** అవినీతి కుపంలో కూరుకుపోయి బిఆర్ఎస్ పార్టీ కోలుకోలేని స్థితిలో ఉందని, తెలంగాణ రాష్ట్రాన్ని దోచిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరేషాన్ లో ఉన్నారని, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రాజకీయాల్లో ఉండాలి అనుకునే వారంతా బిజెపిలోకి రావాలని, ముస్లింలకు 10 శాతం కలిపి బీసీలకు 42% రిజర్వేషన్లు అంటూ బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని మహబూబ్నగర్ ఎంపీ బీజేపీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. ఆదివారం జడ్చర్ల పట్టణంలోని ప్రేమ రంగ గార్డెన్లో స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ పార్టీ సన్నాహక సమావేశంలో ఎంపీ డీకే అరుణ జిల్లా ఎన్నికల ఇన్చార్జి చింతల రామచంద్ర రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం పెద్దపల్లిలో నవోదయ ఏర్పాటుకు జడ్చర్ల బైపాస్ తీసుకొచ్చిన సందర్భంగా ఎంపీ డీకే అరుణను స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని గత పది ఏళ్లలో బీఆర్ఎస్ మోసం చేస్తే ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో కాంగ్రెస్ అదే బాటలో పయనిస్తుందని అధికారంలోకి వచ్చింది మొదలు ఏ ఒక్క హామీ కాంగ్రెస్ నెరవేర్చలేకపోయిందని, అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేస్తూనే ఉందని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు మొత్తం బీసీలకే రిజర్వేషన్ అమలు చేయాలని ఇది చేతకాక ఒక డమ్మీ తీర్మానం పంపి నింద బిజెపి వైపే ఇస్తామంటే ఊరుకోమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఇలాంటి ఏదో ఒకటి ఆరోపణ ఎత్తుకొని అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని అన్నారు. అనుభవం లేని రేవంత్ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయిందని అన్నారు.

కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనను చూసి పది కాలాలపాటు రాజకీయాలు ఉండాలి అనుకునేవారు బీజేపీలోకి వస్తున్నారని, ఈ దేశంలో ప్రజల విశ్వాసం చురగొన్న పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపినే నాని అన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పైసల తోనే జరుగుతుందని గ్రామాల్లో రోడ్డు, రేషన్ బియ్యం, విధి లైట్స్, కిసాన్ సమ్మాన్ నిధులు, ఎరువులపై ఏడాదికి ఎకరానికి 22 వేల సబ్సిడీ ఇస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వాన్ని ఇదేనని అన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపీ నే అని ప్రజలు రాజకీయ నాయకులు విశ్వసిస్తున్నారని, ఆ విశ్వాసాన్ని నమ్మి నేడు గువ్వల బాలరాజ్ బీజేపీ పార్టీలో చేరారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కార్యకర్తలకు కల్పించాలని, అలాంటి వారినే ప్రజలు ఎన్నుకుంటారని గ్రామాల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకులు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిపై గళమెత్తలని ఎంపీ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల ఇంచార్జ్ చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జిల్లా అయిన పాలమూరు జిల్లా పరిషత్ బిజెపి కైవసం చేసుకోవాలని, అన్ని వర్గాల అభ్యున్నతికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తల పైన ఉన్నదని, ఇంటింటికి బిజెపి కార్యక్రమం ముమ్మరం చేయాలని, కష్టపడి పని చేస్తే పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని దానికి అనుకూలంగా ఫలితం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాలవర్ధన్ గౌడ్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, నాయకులు ఎంబి బాలకృష్ణ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 70 ఏళ్లు దాటిన అందరికీ ఆయుష్ మాన్ భారత్..

మొదటి పేజీ తరువాయి

రిటైర్మెంట్ 70 సంవత్సరాలు దాటిన అందరికీ ఆయుష్ మాన్ భారత్, కులాలతో సంబంధం లేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం తెలంగాణలోని ప్రతీ గల్లీలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని.. ఈ జన ఔషధ కేంద్రాల్లో మందులు అందే విధంగా చూస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించడం కొరకు యువ వికాస్ ను ఏర్పాటు చేసింది అన్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 90 శాతం తక్కువ ధరలకు మందులు అందే విధంగా జన ఔషధ కేంద్రాలకు మెడిసిన్లు సప్లై చేసే కేంద్రాన్ని గవర్నర్ ఉప్పల్ లో ప్రారంభించారని.. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలి.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవను ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిపైన నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఐదు లక్షలకు ఇంకా కొన్ని కలిపి వైద్యాన్ని అందిస్తారా అనే కోణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.

# కేటీఆర్ గ్యాప్‌పై మౌనం, సింగరేణి కార్మికుల కోసం యాత్ర ప్రకటన

**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు.



కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హై కమాండ్ ఎందుకు చర్చించలేదని నిలదీశారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తాననని ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత.

సింగరేణి కార్మికులకు భరోసా కల్పించేందుకే ఈ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు కార్మికుల సమస్యలపై %ఎమీ%తో కలసి అలయన్స్‌గా పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి తాను గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నానని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో లెఫ్ట్ సంఘాలతో కలసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈసారి సింగరేణి కార్మికులకు దసరా బోనస్‌ను 37శాతం ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి లాభాలను ఎందుకు తక్కువ చేసి చూపిస్తోందని ప్రశ్నించారు ఎమ్మెల్సీ కవిత. సింగరేణి జాగృతి, %ఎమీ% అలయన్స్ కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని ఉద్ఘాటించారు. సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. సింగరేణిలో రాజకీయ అవినీతి ఎక్కువ అయిందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం తీసుకునే కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై అన్ని సంఘాలు కలిసి పనిచేయాలని సూచించారు. ఓపెన్ కాస్ట్ మైన్స్‌తో పెద్ద పెద్ద వాళ్లకు లాభం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండర్ గ్రౌండ్ మైన్స్‌ను ఓపెన్ చేయాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చాక సింగరేణిలో పనిచేసేవారికి ఇండిపెండెంట్‌గా ఉద్యోగాలు ఇచ్చామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో సీఎం రేవంత్ ఆకస్మిక పర్యటన



**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి మునిగిన రహదారులు, ఇళ్లలోకి ప్రవేశించిన వరదనీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా, లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు.

ఈ పర్యటనలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కూడా సీఎం వెంట ఉన్నారు. హైదరాబాద్‌లో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అధికారులు వెల్లడించారు.

# పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన కొండా మురళి



**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** కాంగ్రెస్ నేత కొండా మురళి పీసీసీ క్రమశిక్షణా కమిటీ ముందు హాజరయ్యారు. ఇప్పటికే ఒకసారి హాజరై వివరణ ఇచ్చారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను గతంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. ఈక్రమంలో ఆయన కమిటీ ముందు ఆదివారం మరోసారి హాజరయ్యారు. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే తమ రక్తంలో ఉందన్నారు. పార్టీ ఏ ఆదేశమిచ్చినా తప్పక పాటిస్తామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. క్రమశిక్షణ కమిటీ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చినట్లు కొండా మురళి వివరించారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం మా దృష్టికి రాలేదు: మల్లు రవి

క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మాట్లాడుతూ.. వరంగల్ నేతల మధ్య విభేదాలు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అంశంపై చర్చించామన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం తమ దృష్టికి రాలేదన్నారు. కొండా మురళి లిఖితపూర్వకంగా సమాచారం ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా లిఖితపూర్వకంగా సమాచారం ఇచ్చారని వివరించారు.

# రిపోర్ట్ చూసి నిర్ఘాంతపోయాం

**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** దేవాదుల ప్రాజెక్ట్‌కు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మించడానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. అయితే ఈ ప్రాజక్ట్ కారణంగా.. పొరుగునున్న ఛత్తీస్‌గఢ్‌లో మునిగిపోయే ప్రాంతాలకు పరిహారం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక ఈ ప్రాజెక్ట్ భూసేకరణకు సంబంధించి.. సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. రైతులకు న్యాయబద్ధమైన.. మానవీయ కోణంలో ఆలోచించి పరిహారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను తమ హయాంలోనే పూర్తి చేస్తామని ప్రకటించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన రిపోర్టును సంక్షిప్తం చేసిన ముగ్గురు అధికారులు కమిషన్ నివేదిక చూసి తాము నిర్ఘాంతపోయామన్నారు. కాళేశ్వరం డిజైన్ చేసింది వారే.. కూలిపోయింది వారి హయంలోనే అంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కాళేశ్వరంపై విచారణకు కమిషన్ ఆదేశిస్తే.. గత పాలకుల అవినీతి, అసమర్థత కారణంగానే కూలిపోయిందని చెప్పారని తెలిపారు. ఈ రిపోర్ట్ తాను కానీ.. సీఎం రేవంత్ రెడ్డి కానీ ఇవ్వలేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని మంత్రి ఉత్తమ్ కుండబద్దలు కొట్టారు. ప్రాజెక్ట్ నిర్మించి.. కూల్చి మళ్ళీ మేమే కడతామంటే ఎలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. నీటిని మూడు బ్యారేజీల్లో నిలువ ఉంచ వద్దని ఎన్‌డీఎస్ఏ గతంలోనే స్పష్టం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా నీటిని విడుదల చేస్తే గ్రామాలు కొట్టుకు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము తుమ్మడిహట్టి ప్రాజెక్ట్ నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. ఇక ఏపీలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్మించి తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌కు తాము పూర్తి వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని కేంద్రానికి స్పష్టం చేశామని ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ అంశంలో తాము చట్టపరంగా.. న్యాయ పరంగా ముందుకు వెళతానని మంత్రి ఉత్తమ్ వివరించారు.

## తెలంగాణకు మాత్రం అడ్డంకులు ఎందుకు? బీసీ బిల్లుపై తెలుగులో ట్వీట్ చేసిన కాంగ్రెస్ అగ్రనేత

**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు బిల్లుపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా తెలుగులో ఆసక్తికర పోస్ట్ వేశారు. ఈ మేరకు ఆయన కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను ప్రశ్నించారు. 2023 నవంబర్ 9న, బీహార్ అసెంబ్లీ, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలు, వెనుకబడిన వర్గాలకు (ఈబీసీ) రిజర్వేషన్లు 65%కి పెంచే బిల్లును ఆమోదించిచారని తెలిపారు. నవంబర్ 10, 2023న లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా ఆమోదం తెలిపిందన్నారు. గవర్నర్ తన సమ్మతి ఇచ్చిన తర్వాత, ఆ బిల్లు 2023 నవంబర్ 21న అధికారికంగా చట్టంగా మారిందని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో 2025 మార్చి 17న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాల (బీసీ) రిజర్వేషన్లను 67%కి (ఇందులో 42% బీసీలకు రిజర్వేషన్) పెంచే బిల్లును ఆమోదించిందని తెలిపారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ మరుసటి రోజే ఆమోదం తెలిపిందని, మార్చి 30, 2025 న గవర్నర్ ఆ బిల్లును భారత రాష్ట్రపతికి సమ్మతి కోసం పంపారని గుర్తుకుచేశారు. నాలుగు నెలలు గడిచినా సమ్మతి ఇప్పటికీ రాలేదని తెలిపారు. బీహార్ చట్టం అమల్లోకి వచ్చినప్పుడు నితీశ్ కుమార్ ఇంకా పార్టీ మార్పు చేయకుండా జేడీయూ, ఆర్జేడీ, ఐఎన్సీ కూటమి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. బీహార్‌లోని సామాజిక వాస్తవాల దృష్ట్యా, ఆ బిల్లుకు గవర్నర్ సమ్మతిని ఆలస్యం చేయించడం లేదా అడ్డుకోవడం బీజేపీకి సాధ్యం కాలేదన్నారు. గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి సమ్మతి కోసం పంపలేదని గమనించడం ముఖ్యమన్నారు. అయితే, తెలంగాణలో మాత్రం బీజేపీ అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. ఇది తమ సామాజిక న్యాయానికి కట్టుబాటు ఎంత వరకు ఉందో బయటపెడుతోందని, రాష్ట్రపతి సమ్మతి కోసం నాలుగు నెలలకు పైగా ఎందుకు నిలిపివేశారు? అని ప్రశ్నించారు.



# రాయలసీమ లిఫ్ట్‌ను ఆపేయాలి.. అదే జరిగితే శ్రీశైలం ఖాళీ అవుతుంది



**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** మధిర నియోజకవర్గ పరిధిలోని వంగవీడులో రూ. 630.30 కోట్ల వ్యయంతో జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధాన అతిథిగా పాల్గొనగా, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ రైతులు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని సాగర్ కాలువల నుంచి నీరు పొందాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. మధిర నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని ఏరు దాటుతున్నా, ఆ నీరు వృథా అవుతోంది. ఉద్యమాల సమయంలో ఇది చేయలేకపోయాం, కానీ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క చుక్క నీటినీ సద్వినియోగం చేయలేదన్నారు. ఉమ్మడి రాష్ట్ర కాలంలో ప్రారంభమైన ప్రాజెక్టులు పూర్తి చేయలేదని, ముఖ్యంగా జలిముడి ప్రాజెక్ట్ పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని ఆయన విమర్శించారు. దయలేని బిఆర్ఎస్ పాలన తర్వాత, ఇంద్రమ్మ రాజ్యం రాగానే ఈ పథకానికి మోక్షం లభించింది. మూడో జోన్‌లో 35 వేల ఎకరాలకు నీరు అందించేందుకు ఈ ప్రాజెక్ట్ దోహదం చేస్తుంది అని భట్టి విక్రమార్క తెలిపారు.

అంతేకాకుండా.. సాగర్ మూడో జోన్ మొత్తం రెండో జోన్‌లో కలిసేలా రూపకల్పన చేస్తున్నాం. ఖమ్మం జిల్లా మొత్తం సాగర్ నీటిపైనే ఆధారపడి ఉంది. మనం కేవలం 1 టిఎంసీ కృష్ణా నీటిని వాడుకుంటుంటే, ఆంధ్రప్రదేశ్ వారు 11 టిఎంసీ ల నీటిని వినియోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది జరిగితే శ్రీశైలం ఖాళీ అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

బనకచర్ల ప్రాజెక్ట్‌కి వ్యతిరేకంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పోరాడి ఆ ప్రాజెక్ట్‌ను ఆపారని తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ పూర్తి అయితే నల్గొండ, ఖమ్మం జిల్లాలకు నష్టం జరుగుతుందని హెచ్చరిస్తూ, దానిని ఆపేందుకు మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పోలవరం ముంపు భూములను తెలంగాణకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ బనకచర్ల ప్రాజెక్ట్‌ను అంగీకరించబోం. యావత్ కేబినెట్ బనకచర్ల వ్యతిరేక పోరాటంలో ముందుంటుంది అని స్పష్టం చేశారు. జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే, మధిర నియోజకవర్గ రైతులకు సాగునీటి సమస్య పరిష్కారమవుతుందని, పంటల ఉత్పాదకత పెరిగి ఆర్థికంగా రైతులు లాభపడతారని తెలిపారు.

# ప్రాజెక్ట్‌లను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా నిర్మించాడా? అని ప్రజలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. అలాగే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సన్న బియ్యం పంపిణి చేశాడా? అంటూ ప్రజలను అడిగారు. రూ. 12 వేల కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ప్రజా సంక్షేమంపై మాత్రమే ఉంటుందని.. అంతే కానీ ఓట్లపై ఉండదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. అపర భగీరథుడని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ చివరి ఆయకట్టు రైతులకు తొలిసారి నీరు ఇచ్చేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కంకణం కట్టుకున్నారని తెలిపారు. దశబ్ద కాలంగా జవహర్ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీరం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతోందని మండిపడ్డారు. నాగార్జునసాగర్ నీరు పాలేరు రిజర్వాయర్ ద్వారా వైరాకు అక్కడి నుంచి మధిర, ఎర్రిపాలెం మండలాలకు సాగునీరు.. తాగునీరు అందించేందుకు డిప్యూటీ సీఎం భట్టి ప్రణాళికలు రచించారని వివరించారు. అందుకు రూ.630. 30 కోట్లతో ఈ రోజు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని రేవంత్ సర్కార్ పరుగులు పెట్టిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. మాట ఇచ్చాం ఇల్లు పూర్తి చేస్తున్నాం.. అర్హులైన పేద ప్రజలు ఎవరూ కూడా ఇందిరమ్మ ఇళ్లు రాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. తమ ప్రభుత్వంలో రైతులకు టింగు టింగు మంటూ వారి ఖాతాలో రైతు భరోసా పథకం కింద నగదు పంపిణీ జరిగిందన్నారు. భూ భారతితో రైతులకు అనుకూలమైన చట్టం చేశామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదవానికి సేవ చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు.

## నేను రిటైర్మెంట్ తీసుకోను: మాజీ మంత్రి మల్లారెడ్డి

**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** మరికొద్ది రోజుల తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపిన మాజీ మంత్రి మల్లారెడ్డి . రిటైర్మెంట్ పై యూ టర్న్ తీసుకున్నాడు. ఆదివారం ఉదయం ఓ కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ రిపోర్టర్ శనివారం చేసిన వ్యాఖ్యలపై ప్రశ్నిస్తూ.. వారసత్వాన్ని కొనసాగిస్తారా అని ప్రశ్నించారు. రిపోర్టర్ ప్రశ్నకు మల్లారెడ్డి స్పందిస్తూ.. తాను రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకునే ప్రసక్తే లేదని, శనివారం చేసిన వ్యాఖ్యలు తప్పుగా వెళ్లాయని అన్నారు. తనను నిన్న విలేకరి ఏ పార్టీలో చేరుతున్నారని అడిగిన ప్రశ్నకు స్పందించానని, తాను దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థలను ఏర్పాటు చేస్తానని, ఇంకా మూడు సంవత్సరాలు పదవి తనకు ఉందని, అలాగే ప్రస్తుతం తనకు 73 సంవత్సరాలు ఉన్నాయని చెప్పినట్లు గుర్తు చేశారు. అలాగే జపాన్ దేశంలో రిటైర్మెంట్ లేదని, అలాగే తనకు కూడా రాజకీయాల నుంచి రిటైర్మెంట్ లేదని తాను రాజకీయాల నుంచి తప్పుకొనని మాజీ మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు.

# మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ భ్రమపడుతుంది : జగదీష్ రెడ్డి



**న్యూస్ డెస్క్,10 ఆగష్టు (కెరటం న్యూస్):** మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌ను లేవనీయకుండా చేయాలనే కుట్ర చేస్తుందని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ అరెస్ట్ కోసం కాంగ్రెస్ తాపత్రయపడుతోందని తెలిపారు. రేపటి తెలంగాణ కేసీఆర్ దేనని తెలిసే.. ఇరు పార్టీలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని విమర్శించారు. కేసీఆర్‌ని అరెస్ట్ చేయడం కాంగ్రెస్ వల్ల కావడం లేదని, సీబీఐకి అప్పగిస్తే తాము అరెస్ట్ చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పోటీ పడుతున్నారని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. గల్లీ నాయకులకు ఢిల్లీ ప్రమోషన్లు వస్తే.. ఇలాంటి పనులే చేస్తారని ఎద్దేవా చేశారు. వారికి ప్రమోషన్లు రావడం వల్లే రాష్ట్ర ప్రజలకు కష్టాలొచ్చాయని చెప్పుకొచ్చారు. మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ భ్రమపడుతుందని విమర్శించారు. ప్రధాని మోదీ పని అయిపోయిందని, ఇతరుల ఆక్సిజన్ మీద నడిచే పార్టీ బీజేపీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో దమ్ముంటే కుటుంబంతో బండి సంజయ్ గుడిలో ప్రమాణం చేయాలని జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి

# డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

**630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ**

**సంవత్సర కాలంలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి**

**సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం**

**బనకచెర్ల ప్రాజెక్టు అన్ని దశలలో అడ్డుకుంటాం**

**630 కోట్ల రూపాయలతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం**



**ఖమ్మం/మధిర, 10 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు. కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్టు తీసుకుని వచ్చి, సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించు కుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం



అన్యాయమని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వరద జిల్లాలో మన హక్కు తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను గత పాలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని బియ్యం గా మార్చి పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వైద్య, విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటుందని అన్నారు. 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను సంవత్సరం లోపు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుందని దీనికోసం ప్రత్యేకంగా 45 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మధిర మండలంలో 13 వేల ఎకరాల, ఎర్రుపాలెం మండలంలో 19 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గత పాలకులు చేసిన



అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సిడబ్ల్యుసి వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన అవినీతి కారణంగానే ఆ ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. భూ భారతితో పేద రైతులకు న్యాయం చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వంగవీడుకు డబల్ రోడ్ వేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 33 వేల ఎకరాల రెండు పంటలు పండుతూ సస్యశ్యామలంగా పండించడం కోసం ఈ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడత కింద 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా డబ్బులు పడుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపట్ల భక్తి, విశ్వాసాన్ని ప్రతిబింబించే పండుగ బోనాలు

**శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెంలో ఘనంగా శ్రావణమాస బోనాల జాతర**



**కొత్తగూడెం, 10 ఆగష్టు (కెరటం న్యూస్):** మహిళల పట్ల భక్తిని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రతిబింబించే పండుగ శ్రావణ మాస బోనాల పండుగ అని, మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు అనాదిగా జరుపుకుంటున్న బోనాల పండుగని నేటితరం సైతం రెట్టింపు ఉత్సహంతో ప్రతీఏటా జరుపుకోవడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లేపాక్షి సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి పోచమ్మ తల్లి దేవాలయం వరకు బోనాలతో మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. జాతరను ప్రారంభించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ.. మహిళలు ఈ ఉత్సవంలో చూపించే భక్తి, శ్రద్ధ మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని, మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. సమాజంలో స్త్రీల భద్రత, గౌరవం, సమానత్వం కోసం మనమందరం కలిసికట్టుగా కృషిచేయాలని, ఈ బోనాల పండుగ ప్రతి ఇంటికి 'సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం 'తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్లా రాజనర్సు, రాచర్ల శ్యామ్, అభిరాం, కళ్యాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదవర్గాలను ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

**మారుమూలపల్లెలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువచేయాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కెసిఓపి క్లబ్బులో కేర్ ఆస్పత్రుల వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**కొత్తగూడెం, 10 ఆగష్టు (కెరటం న్యూస్):** ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరూ వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓపి క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయకోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపారకోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జిఆర్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిభిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**ఖమ్మం టౌన్, 10 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం నగర 57వ డివిజన్ వడ్డెర కాలనీలో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించబడింది. కాలనీవాసులందరూ పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని అమ్మవారి మొక్కలు చెల్లించేందుకు ఆడబిడ్డలు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీ పెద్దలు, నిర్వాహకులు సమిష్టిగా పూజా కార్యక్రమాలను భక్తి భావంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం నగర టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, గతంలో ఈ డివిజన్ కార్పొరేటర్‌గా సేవలందించిన పగడాల నాగరాజు భక్తులందరికీ, ప్రాంతవాసులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వల్ల గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి**

**మధిర ఇండోర్ స్టేడియంను సందర్శించి క్రీడాకారులతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం, మంత్రులు**



**ఖమ్మం బ్యూరో, 10 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కి కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజక వర్గం పర్యటనలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి మధిర ఇండోర్ స్టేడియం సందర్శించారు. స్టేడియం లో క్రీడాకారులతో ముచ్చటించారు. రోజు క్రీడ సాధన కు వస్తున్నారా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ స్టేడియం స్థితిగతుల పై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలి ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ, ప్రభుత్వం ద్వారా క్రీడల్లో రాణించే క్రీడాకారులకు తప్పక ప్రోత్సహం అందించడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వలన గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి కి వెళ్ళవచ్చని సూచించారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు. యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇచ్చే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని, ఎంతో మంది మట్టిలోని మాణిక్యాలను బయటకు తేవచ్చని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, క్రీడలను నిర్వహించేందుకు లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ రిటైర్..?




స్పోర్ట్స్ న్యూస్ ,10 ఆగష్టు (కెరటం న్యూస్):టీ20, టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన భారత దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి గ్రౌండ్‌లోకి ఎప్పుడు అడుగుపెడతారా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు ఇకపై వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనున్నారు. ఈ సమయంలో.. ఈ ఇద్దరు మాజీ కెప్టెన్ల గురించి ఒక షాకింగ్ న్యూస్ వినబడుతోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో టీమిండియా ఆస్ట్రేలియాలో పర్యటించాల్సి ఉంది. నివేదికల ప్రకారం.. ఈ పర్యటన రోహిత్, విరాట్‌ల చివరి పర్యటన కావచ్చు. ఈ ఇద్దరు క్రికెటర్లు ఆస్ట్రేలియా పర్యటనలో తమ కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడవచ్చు.

బీసీసీఐ కొత్త వ్యూహం..

ఈ ఏడాది టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027లో జరగనున్న వన్డే ప్రపంచ కప్‌లో ఆడాలనే కోరికను వ్యక్తం చేశారు. అయితే వారి కోరిక ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది. నివేదికల ప్రకారం.. ఆస్ట్రేలియాలో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చివరిసారిగా కనిపించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఎందుకంటే 2027లో జరగనున్న వన్డే ప్రపంచ కప్‌లో యువతకు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ ప్రణాళికలు చేస్తుంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు ఆస్ట్రేలియా పర్యటన తర్వాత మరింత కాలం ఆడాలనుకుంటే డిసెంబర్‌లో వన్డే ఫార్మాట్‌లో జరిగే దేశీయ సిరీస్ విజయ్ హజారే ట్రోఫీలో వారు తమ రాష్ట్ర జట్ల తరపున ఆడాల్సి రావచ్చని బీసీసీఐ అధికారి తెలిపారు.

ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేలవంగా రాణించారు. దీని తర్వాత వారు రంజీ ట్రోఫీలో ఆడవలసి వచ్చింది. కానీ ఈ ఇద్దరు ఆటగాళ్లు ఇక్కడ కూడా విఫలమయ్యారు. ఆ తర్వాత వారు టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యారు. రోహిత్ , కోహ్లీ ఈ సంవత్సరం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో చివరిసారిగా టీమ్ ఇండియా తరపున ఆడారు. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. రోహిత్ శర్మ ఆస్ట్రేలియా పర్యటనలో జట్టుకు నాయకత్వం వహిస్తాడు. కానీ వారి ముందు బీసీసీఐ రిటైర్‌మెంట్ షరతులను పెట్టే అవకాశం ఉంది.


ఆస్ట్రేలియా టూర్

అక్టోబర్ 19: మొదటి వన్డే (పెర్త్)

అక్టోబర్ 23: రెండవ వన్డే (అడిలైడ్)

అక్టోబర్ 25: మూడవ వన్డే (సిడ్నీ)

# హరీశ్ శంకర్‌లో విజయ్ దేవరకొండ మూవీ.. కెరీర్ నాశనం చేసుకోవద్దంటూన ఫ్యాన్స్



మూవీ న్యూస్, 10 ఆగష్టు (కెరటం న్యూస్): యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు హరీశ్ శంకర్‌తో కలిసి సినిమా చేయబోతున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కింగ్‌డమ్ సినిమాతో తన కెరీర్‌కు మంచి స్థానం సొంతం చేసుకున్న విజయ్‌కు ఈ ప్రాజెక్ట్ పై అనేక మంది ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హరీశ్ శంకర్‌తో సినిమా చేయడం వల్ల మీ కెరీర్ స్మాష్ అవుతుంది అని అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.


హరీశ్ శంకర్ గతంలో గబ్బర్ సింగ్ తర్వాత పలు పెద్ద హిట్ సినిమాలు లేవు. సాయి ధరం తేజ్‌తో చేసిన 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్' గరిష్ట విజయం అయినప్పటికీ, ఆయన దర్శకత్వంలో వచ్చిన 'మిస్టర్ బచ్చన్' వంటి సినిమాలు భారీ డిజాస్టర్‌లుగా నిలిచాయి. ఈ నేపథ్యంలో హరీశ్ శంకర్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ సినిమా చేస్తే అది కూడా ఫ్లాప్ అవుతుందని కామెంట్స్ చేస్తున్నారు.. ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని, తన కెరీర్ నాశనం కాకుండా జాగ్రత్తగా ఉండాలని గట్టిగానే కోరుతున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటనలు వెలువడలేదు, కానీ సితార ఎంటర్టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమా నిర్మాణంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అధికారిక సమాచారం వచ్చే వరకు హిట్ ఫట్ మీద అంచనాలు వేయడం త్వరలోనే నిర్ణయిస్తాం అని సినీ వర్గాలు అంటున్నాయి.

# జోడీ కుదిరిందా?



మూవీ న్యూస్, 10 ఆగష్టు (కెరటం న్యూస్): పూజా హెగ్డే ప్రస్తుతం తమిళంలో వరుస సినిమాలతో జోరు చూపిస్తున్నప్పటికీ తెలుగు నుంచి ఇంకా కొత్త కబురేదీ వినిపించలేదు. దుల్కర్ సల్మాన్ - రవి నేలకుదిటి కలయికలో రూపొందుతున్న చిత్రంలో నాయికగా కనిపించనున్నట్లు తెలుస్తున్నా.. అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే ఇప్పుడు పూజ పేరు మరో తెలుగు సినిమా విషయంలోనూ బలంగా వినిపిస్తోంది. నితిన్ కథానాయకుడిగా విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా పూజా హెగ్డే పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై ఆమెతో సంప్రదింపులు మొదలైనట్లు తెలిసింది. క్రీడా నేపథ్య కథాంశంతో రూపొందనున్న ఈ సినిమాలో నితిన్ హార్స్ రైడర్‌గా కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం గుర్రపు స్వారీలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రానికి 'స్వారీ' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా ఏడాది చివర్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# 'ఉదయ్‌పుర్ ఫైల్స్' నిర్మాతకు బెదిరింపులు!




మూవీ న్యూస్, 10 ఆగష్టు (కెరటం న్యూస్): 'ఉదయ్‌పుర్ ఫైల్స్' విడుదల నేపథ్యంలో తనను హత్య చేస్తానంటూ ఓ వ్యక్తి నుంచి బెదిరింపులు వచ్చాయని నిర్మాత అమిత్ జానీ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తనకు బెదిరింపు కాల్ వచ్చిన నంబరును షేర్ చేస్తూ.. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తర్‌ప్రదేశ్ పోలీసు శాఖల సోషల్ మీడియా ఖాతాలను ట్యాగ్ చేశారు. అతడిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వివాదాస్పద సినిమా విడుదలకు ముందు అమిత్ జానీకి కేంద్ర హోంశాఖ వై కేటగిరీ భద్రత కల్పించింది.

2022లో ఉదయ్‌పుర్‌లో జరిగిన దర్జీ కన్హయ్యలాల్ హత్య, తదనంతర పరిణామాల నేపథ్యంతో రూపొందిన సినిమా 'ఉదయ్‌పుర్ ఫైల్స్'. ట్రైలర్ విడుదలైన నాటి నుంచే ఈ చిత్రంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ చిత్రాన్ని బ్యాన్ చేయాలంటూ పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ సినిమా విడుదలైతే మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీంతో, సినిమా విడుదల వాయిదా పడింది. సెన్సార్ పూర్తయిన సినిమా విడుదల వాయిదాను ఆపడంపై దర్శక, నిర్మాతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఎట్టకేలకు ఈ నెల 8న విడుదలైంది. కన్హయ్య పాత్రలో విజయ్ రాజ్ నటించారు. రజనీష్ దుగ్గల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.